# మనం
## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం । 18 । అక్టోబర్ । 2026 పేజీలు: 12







# స్వీయ గణనతో సమయం ఆదా, కచ్చితమైన
# జనాభా వివరాల సేకరణ

**జనాభా గణనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలి**

**రాష్ట్ర సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళీ కేరి**

2

సంగారెడ్డి, అక్టోబర్ 17 మనం న్యూస్ ప్రతినిధి : జనాభా గణనలో స్వీయ గణన ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి, సమయాన్ని ఆదా చేయడంతోపాటు కచ్చితమైన, నాణ్యమైన సమాచారాన్ని సేకరించాలని తెలంగాణ రాష్ట్ర సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళీ కేరి సూచించారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు జనాభా గణన రెండో దశ పై నిర్వహించిన శిక్ష ణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్తో కలిసి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, జనాభా గణన నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు.

### పెండింగ్ నోటీసుల పంపిణీ, విచారణలను
# వేగవంతంగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్**



2

సంగారెడ్డి, అక్టోబర్ 17 మనం న్యూస్ ప్రతినిధి : ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ -ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో పెండింగ్లో ఉన్న నోటీసుల పంపిణీ, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ , అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ ఐ ఆర్-2026 ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.

### హుస్నాబాద్ నియోజకవర్గానికి
# మరో దసరా కానుక





హుస్నాబాద్, రిపోర్టర్ :అక్టోబర్ 17, మనం న్యూస్: మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్లో స్విమ్మింగ్ పూల్, వాటర్ స్పోర్ట్స్ మౌలిక వసతుల నిర్వహణకు ప్రభుత్వ ఉత్తర్వులు.

2

రెండు రోజుల క్రితం కబడ్డీ అకాడమీ.. నేడు స్విమ్మింగ్ పూల్కు సంబంధించి మరో కీలక నిర్ణయం హుస్నాబాద్ను క్రీడా హబ్గా తీర్చిదిద్దుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్కు కృతజ్ఞతలు తెలిపిన నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, యువత సిద్దిపేట: హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో హుస్నాబాద్లో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.



3

### భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలను అందించడంలో
# పండుగలదే కీలక పాత్ర



# స్వీయ గణనతో సమయం ఆదా, కచ్చితమైన జనాభా వివరాల సేకరణ

**జనాభా గణనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలి**

**రాష్ట్ర సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళీ కేరి**






సంగారెడ్డి, అక్టోబర్ 17 మనం న్యూస్ ప్రతినిధి : జనాభా గణనలో స్వీయ గణన ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి, సమయాన్ని ఆదా చేయడంతోపాటు కచ్చితమైన, నాణ్యమైన సమాచారాన్ని సేకరించాలని తెలంగాణ రాష్ట్ర సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళీ కేరి సూచించారు.

శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు జనాభా గణన రెండో దశ పై నిర్వహించిన శిక్ష ణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్తో కలిసి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, జనాభా గణన నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా భారతి హోళీ కేరి మాట్లాడుతూ, జనాభా గణన మొదటి దశలో గృహాల జాబితా తయారీ, గృహాల వివరాలు, కుటుంబ సభ్యుల సంఖ్యకు సంబంధించిన సమాచారాన్ని సేకరించినట్లు తెలిపారు. రెండో దశలో ప్రతి వ్యక్తికి సంబంధించిన వివరాలను నిబంధనల ప్రకారం కచ్చితంగా నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

స్వీయ గణనకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సంబంధిత యాప్లో ముందుగానే నమోదు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్వీయ గణన పూర్తయిన అనంతరం ఎన్యూమరేటర్లు సంబంధిత కుటుంబాలను సందర్శించి, నమోదు చేసిన వివరాలను పరిశీలించాలని, అవసరమైన చోట సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ విధానం ద్వారా ఎన్యూమరేటర్ల పని భారం తగ్గడంతోపాటు ప్రజల సమయం కూడా ఆదా అవుతుందని వివరించారు. జిల్లా జనాభాను దృష్టిలో ఉంచుకొని నిర్ణీత సమయంలో స్వీయ గణన లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.

ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర శాఖల సిబ్బంది సహకారంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.

**క్షేత్రస్థాయి పరిశీలనతో వివరాల కచ్చితత్వం**

గతంలో నిర్వహించిన హౌస్లిస్టింగ్ ఆపరేషన్ లో సేకరించిన వివరాలను ఆధారంగా తీసుకొని, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆమె సూచించారు.

జనాభా పెరుగుదల, కొత్త నిర్మాణాలు, వలసలు, గుర్తింపునకు నోచుకోని నివాసాలు, సంస్థాగత గృహాలు, ఖాళీ గృహాలు తదితర అంశాలను పరిశీలించి, సంబంధిత వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో నమోదు చేయాలని తెలిపారు.

ఇళ్లు లేని వ్యక్తులతో సహా అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు జనాభా గణనలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జనాభా గణనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సీపీఓ గీత, ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గానికి మరో దసరా కానుక

హుస్నాబాద్, రిపోర్టర్ :అక్టోబర్ 17, మనం న్యూస్: మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్లో స్విమ్మింగ్ పూల్, వాటర్ స్పోర్ట్స్ మౌలిక వసతుల నిర్వహణకు ప్రభుత్వ ఉత్తర్వులు.

రెండు రోజుల క్రితం కబడ్డీ అకాడమీ.. నేడు స్విమ్మింగ్ పూల్కు సంబంధించి మరో కీలక నిర్ణయం హుస్నాబాద్ను క్రీడా హబ్గా తీర్చిదిద్దుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్కు కృతజ్ఞతలు తెలిపిన నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, యువత సిద్దిపేట: హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో హుస్నాబాద్లో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అత్యాధునిక స్విమ్మింగ్ పూల్తో పాటు స్టేడియం సమీపంలోని చెరువు వద్ద ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్ మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అనుమతినిస్తూ ఆర్థిక శాఖ G.O.Rt.No.1673, తేదీ: 17.10.2026 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.





స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సతగ్ ) పర్యవేక్షణలో ఈ క్రీడా కేంద్రాలను నిరంతరం అందుబాటులో ఉంచడంతో పాటు, క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ, భద్రతతో కూడిన సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది నియామకం, నిర్వహణ ఏర్పాట్లకు ప్రభుత్వం అనుమతించింది.

రెండు రోజుల క్రితమే హుస్నాబాద్కు కబడ్డీ అకాడమీ మంజూరు కాగా, తాజాగా స్విమ్మింగ్ పూల్, వాటర్ స్పోర్ట్స్ మౌలిక వసతుల నిర్వహణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరుసగా క్రీడా వసతులు అందుబాటులోకి వస్తుండటంతో హుస్నాబాద్ ప్రాంతం క్రీడా కేంద్రంగా అభివృద్ధి చెందే దిశగా అడుగులు వేస్తోంది. ఈ సదుపాయాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువత, క్రీడాకారులకు ఈతతో పాటు రోయింగ్, కనోయింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్లో శిక్షణ పొందేందుకు మెరుగైన అవకాశాలు లభించనున్నాయి. స్థానికంగానే నాణ్యమైన క్రీడా వసతులు అందుబాటులోకి రావడం వల్ల యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెరగడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేందుకు దోహదపడనుంది.

హుస్నాబాద్ నియోజకవర్గాన్ని క్రీడా హబ్గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్కు నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, యువత, క్రీడాభిమానులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.







# పెండింగ్ నోటీసుల పంపిణీ, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్**




సంగారెడ్డి, అక్టోబర్ 17 మనం న్యూస్ ప్రతినిధి : ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ -ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో పెండింగ్లో ఉన్న నోటీసుల పంపిణీ, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ , అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ ఐ ఆర్-2026 ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.

ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్దేశిత ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ) ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం ఫారం-6, 7, 8 దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు జాబితాలో స్థానం కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్దేశిత ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ) ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్-2026 ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, అర్హులైన ఓటర్లకు జాబితాలో చోటు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలకు సూచించారు. ఈ నెలాఖరు వరకు పెండింగ్ నోటీసుల పంపిణీ, విచారణలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్లు పాండు, సంగీత, ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలను అందించడంలో పండుగలదే కీలక పాత్ర

**మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**పూలతో పేర్చిన బతుకమ్మలు- ఆటపాటలతో ఉద్యోగుల సందడి**

సంగారెడ్డి, అక్టోబర్ 17 మనం న్యూస్ ప్రతినిధి : భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయడంలో పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

సంగారెడ్డి కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పట్టణాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ పూలకు ప్రత్యేక స్థానం కల్పిస్తుందని, ప్రకృతిని ఆరాధిస్తూ సంప్రదాయాలను కాపాడుకునే గొప్ప పండుగగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి పండుగలను సామూహికంగా జరుపుకోవడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందుతాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.

వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు,మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి సంప్రదాయబద్ధంగా ఆడిపాడారు. పూలతో అలంకరించిన బతుకమ్మలతో ప్రాంగణమంతా పండుగ శోభ సంతరించుకుంది.







సంప్రదాయబద్ధంగా పండుగను సామూహికంగా జరుపుకోవడంతో కలెక్టరేట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో కలెక్టరేట్లోని వివిధ శాఖల మహిళా అధికారులు ,ఉద్యోగులతో పాటు కలెక్టరేట్ సమీప కాలనీలకు చెందిన మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**- సిద్దిపేట జిల్లా ప్రజలకు, ఆడపడుచులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.**



మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 17: ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెద్దర అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై, తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో ప్రకృతిని ఆరాధిస్తూ, ఆడబిడ్డల ఆనందోత్సాహాల నడుమ జరుపుకునే బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు, ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ప్రకృతితో మమేకమై, పూలనే దేవతగా కొలుస్తూ, గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజించే ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఐక్యతకు, అనుబంధాలకు, ఆత్మీయతకు అద్దం పడుతుందని చెప్పారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఆడబిడ్డలందరూ ఒకచోట చేరి, బతుకమ్మ పాటలు పాడుతూ జరుపుకునే ఈ పండుగ మన తెలంగాణ ప్రత్యేక సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెబుతుందని అన్నారు. బతుకమ్మ అంటే కేవలం పూల పండుగ మాత్రమే కాదు, మన తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, కుటుంబ అనుబంధాలకు, సామాజిక ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ గారి నాయకత్వంలోని ప్రభుత్వం బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించి, మన సంస్కృతికి మరింత ప్రాధాన్యం కల్పించిందని చెప్పారు. ఒకప్పుడు తెలంగాణ పల్లెల్లో జరుపుకునే బతుకమ్మ పండుగ నేడు దేశ విదేశాల్లో ఘనంగా జరుపుకునే స్థాయికి చేరిందని, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా తెలంగాణ బిడ్డలు తమ మూలాలను, సంస్కృతిని, సంప్రదాయాలను మరచిపోకుండా బతుకమ్మ పండుగను ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారని అన్నారు. దేశ విదేశాల్లో బతుకమ్మ పాటలు మారుమోగుతుంటే, తెలంగాణ సంస్కృతి వైభవం ప్రపంచానికి చాటిచెప్పబడుతోందన్నారు.

తొమ్మిది రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ వేడుకల్లో చివరి రోజైన సద్దుల బతుకమ్మ సందర్భంగా గౌరమ్మ ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని, తెలంగాణ ఆడబిడ్డలందరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# ఖేడ్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

**- రూ.45 కోట్ల పనులతో నియోజకవర్గానికి కొత్త కళ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



మనూర్, అక్టోబర్ 17(మనం న్యూస్):నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారాయణఖేడ్ నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, అందులో భాగంగానే నారాయణఖేడ్ కు రూ.45 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో నారాయణఖేడ్ ను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ఎక్కడా అభివృద్ధి జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే అభివృద్ధి పనులకు ఊపు వచ్చిందని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులు

డిగ్రీ కళాశాల వెనుక రూ.5 కోట్లతో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయని, తదుపరి విడతలో మరో రూ.5 కోట్లు కేటాయించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం ఇస్తోందని, ఈ స్టేడియంతో గ్రామీణ క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

బోరంచలో ఎకో కాటేజీలకు రూ.2 కోట్లు, బోటింగ్ కు రూ.2 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. దీనివల్ల పర్యాటకం అభివృద్ధి చెంది స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు.

కమలాపూర్ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసేందుకు రూ.5 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పర్యాటకానికి ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు.

బంజారా భవన్ కు రూ.2 కోట్లు, ఎస్టీ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కు రూ.1.5 కోట్లు మంజూరయ్యాయని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు.

ఆర్డీవో, తహసీల్దార్, క్యాంపు కార్యాలయాల సముదాయానికి రూ.12.5 కోట్లు మంజూరై టెండర్ దశలో ఉందన్నారు. మహిళల ఉపాధి కోసం సెట్విన్ కేంద్రం, నిజాంపేటలో రూ.10 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ వంటివి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తూనే అభివృద్ధి పనులు కూడా వేగంగా చేస్తోందని, నారాయణఖేడ్ రూపురేఖలు మార్చే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# ఆల్ స్టేట్స్ పోలీస్ బైక్ ర్యాలీకి ఐఐటీ హైదరాబాద్లో ఘన స్వాగతం

**'ఏక్ థా దివాస్' కార్యక్రమంలో భాగంగా ఐఐటీ హైదరాబాద్లో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం**

**మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలి .**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**








సంగారెడ్డి అక్టోబర్ 17 మనం న్యూస్ ప్రతినిధి: ఏక్ థా దివాస్'' కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హైదరాబాద్లోని ఐసీసీ నుంచి గుజరాత్లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వరకు నిర్వహిస్తున్న ఆల్ స్టేట్స్ పోలీస్ బైక్ ర్యాలీకి ఐఐటీ హైదరాబాద్లో ఘన స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ,

అనంతరం ఐఐటీ హైదరాబాద్లో ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత తమ జీవితాల్లో అనేక దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. డ్రగ్స్కు బానిసలైన వారి ఆరోగ్యం, భవిష్యత్తు, కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజానికి కూడా తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.

యువత డ్రగ్స్కు దూరంగా ఉంటూ, తమ స్నేహితులు, తోటి విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి తరిమికొట్టేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని తెలిపారు.

ఈగల్ టీమ్ డీఎస్పీ పుష్పన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్, ఎంఎన్ఆర్ యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐఐటీ హైదరాబాద్ డీన్ డా. ప్రశాంత్ కుమార్, డీన్ డా. ప్రేమ్ పాల్,, డీఎస్పీలు, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఇళ్లలో దసరా వెలుగులు నింపిన నందారం నరసింహ గౌడ్

**- 450 మంది పారిశుద్ధ్య, వాటర్ బోర్డు కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ**

**- కార్మికుల సేవలకు గుర్తింపుగా కుటుంబ సమేతంగా ఆత్మీయ కార్యక్రమం**



అమీన్పూర్, అక్టోబర్ 17 (మనం న్యూస్): నిత్యం ప్రజారోగ్య పరిరక్షణకు, తాగునీటి సరఫరాకు అహర్నిశలు శ్రమించే కార్మికుల ఇళ్లలో దసరా పండుగ వెలుగులు నింపాలనే సంకల్పంతో అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయదశమి పండుగను పురస్కరించుకుని అమీన్పూర్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ (వాటర్ బోర్డు) కార్మికులు కలిపి సుమారు 450 మందికి తన నివాసంలో కుటుంబ సమేతంగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.

మహిళా కార్మికులకు చీరలు, పురుష కార్మికులకు షర్టులు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులను సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తూ, వారి పట్ల తనకున్న ఆత్మీయతను ఈ సందర్భంగా చాటుకున్నారు.

**కార్మికుల సేవలు వెలకట్టలేనివి..**

**- నందారం నరసింహ గౌడ్**

ఎండనక, వాననక రహదారులను పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా శ్రమిస్తున్న పారిశుద్ధ్య, వాటర్ బోర్డు కార్మికుల సేవలు వెలకట్టలేనివని నందారం నరసింహ గౌడ్ కొనియాడారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యాల కోసం నిరంతరం కష్టపడే కార్మికులు కూడా తమ కుటుంబాలతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్మికుల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే తమ కుటుంబానికి నిజమైన పండుగ సంతోషమని పేర్కొన్నారు. సమాజానికి ఎంతో సేవ చేస్తున్న కార్మికుల శ్రమను గుర్తించడం, వారితో ఆత్మీయతను పంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని అన్నారు.

**నందారం కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఉండాలి..**

**- కృతజ్ఞతలు తెలిపిన కార్మికులు**

నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే తమ శ్రమను గుర్తించి, దసరా పండుగ వేళ నూతన వస్త్రాలు అందజేసి ఆత్మీయంగా గౌరవించిన నందారం నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులకు కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమను సొంత కుటుంబ సభ్యులుగా భావించి పండుగ ఆనందాన్ని పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. నరసింహ గౌడ్ కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్జీ యువసేన సభ్యులు ఇంద్రేశం ప్రకాష్ ముదిరాజ్, ఇంద్రేశం జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నందారం శ్రీనివాస్ గౌడ్, దాసు యాదవ్, శేఖర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మల్లేష్, భాస్కర్ రెడ్డితో పాటు స్థానిక ప్రముఖులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం 6వ వార్షికోత్సవం

**- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు**



పటాన్ చెరు, అక్టోబర్ 17 (మనం న్యూస్) : పటాన్ చెరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ఆరవ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని..పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. విశ్వ బ్రాహ్మణుల సంక్షేమానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. దేవాలయం అభివృద్ధికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, దయానంద్ చారి, వెంకటేష్, రాజు, రామ్మోహన్, విశ్వకర్మ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు





**ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దంపతులు**

మనూర్, అక్టోబర్ 17(మనం న్యూస్): మానూర్ మండలం బోరంచ గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దంపతులు దర్శించుకున్నారు.

దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం ఉదయం అమ్మవారి ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఆయన సతీమణి అనుపమ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు వేద మంత్రాలతో ప్రత్యేక అర్చనలు జరిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు కలగాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యే దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోరంచ నల్ల పోచమ్మ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లన్న, నర్సింలు, ఆలయ పూజారులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుల్లూరు ఎహెచ్‌సీల్లో డీఎంహెచ్ఓ డాక్టర్ ధనరాజ్ ఆకస్మిక తనిఖీలు

**- విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు.. రోగులకు నాణ్యమైన సేవలే ప్రాధాన్యం**

**- టీకాల కార్యక్రమం, వ్యాధుల స్క్రీనింగ్పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం**

మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 17: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణను ముమ్మరం చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ సీహెచ్ ధనరాజ్ పుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలు, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.

**వైద్య సేవల్లో నాణ్యత పెరగాలి**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని డాక్టర్ ధనరాజ్ సూచించారు. ఔట్ పేషెంట్ (ఓపీ) సేవలను మరింత విస్తృతం చేయడంతో పాటు, ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెరిగేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, రోగుల సమస్యలకు ప్రాధాన్యమిస్తూ సేవలందించాలని ఆదేశించారు.

**ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు**

మధుమేహం, అధిక రక్తపోటు వంటి అసంక్రమిత వ్యాధుల (ఎన్సీడీ) గుర్తింపు కోసం స్క్రీనింగ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని డీఎంహెచ్ఓ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజలకు ఆరోగ్య పరీక్షల ప్రాధాన్యాన్ని వివరించి, వారిని పరీక్షలకు ప్రోత్సహించాలని సూచించారు.

**టీకాల లక్ష్యాన్ని వందశాతం చేరుకోవాలి**

చిన్నారులు, గర్భిణులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు అందించడం అత్యంత కీలకమని డాక్టర్ ధనరాజ్ పేర్కొన్నారు. యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (యూఐపీ) కింద అర్హులైన వారందరికీ టీకాలు అందించి, వందశాతం లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. టీకాల కార్యక్రమంలో ఎవరూ మిగిలిపోకుండా వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



**మందుల కొరత లేకుండా చూడాలి**

ఆసుపత్రిలోని ల్యాబొరేటరీ, ఫార్మసీ, మందుల నిల్వలు, వివిధ రికార్డులను డీఎంహెచ్ఓ తనిఖీ చేశారు. అత్యవసర మందులతో పాటు అవసరమైన ఔషధాలన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, కార్యక్రమాల పురోగతిని క్షేత్రస్థాయి పర్యవేక్షకులు నిరంతరం సమీక్షించాలని సూచించారు.

**సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు**

ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డాక్టర్ ధనరాజ్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో సమయపాలన పాటిస్తూ, ప్రజలకు అందించే వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ఈ తనిఖీల సందర్భంగా పుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని డీఎంహెచ్ఓ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంటు

**క్రీడల్లో గెలుపోటములు సహజం**

**విజేతలకు బహుమతులు ముగిసిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంటు**

**క్రీడల్లో గెలుపోటములు సహజం**

**విజేతలకు బహుమతులు అందజేసిన గవ్వ వంశీధర్ రెడ్డి**



కోహెడ, రిపోర్టర్: అక్టోబర్, 17 మనం న్యూస్: కోహెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి . హోరాహోరీ పోటీలో గెలుపొందిన మొదటి విజేత (విన్నర్) కోహెడ టీం కు 10000 నగదు మరియు ట్రోఫీ, రెండవ విజేత ( రన్నర్) రాయపోలు మండలం వడ్డేపల్లి టీం కు 5000 నగదు మరియు ట్రోఫీ అదేవిధంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు గవ్వ వంశీధర్ రెడ్డి గారి చేతుల మీదుగా నగదు పురస్కారం మరియు ట్రోఫీని అందించడం జరిగింది. ఈ సందర్భంగా గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తును నిర్ణయించే లక్ష్యంతో ముందుకు సాగాలని, ఎటువంటి దురలవాట్లకు లోనుకాకుండా సామాజిక స్పృహను కలిగి ఉండాలని క్రీడల్లో రాణించాలని తనవంతుగా క్రీడలను ప్రోత్సహించడానికి ఎప్పుడూ ముందు వరుసలో ఉంటానని, గత 20 ఏళ్లుగా యువతను ప్రోత్సహించడానికి క్రీడల్ని నిర్వహిస్తూ అప్రతిహతంగా ముందుకు సాగుతున్నామని ప్రజలకు గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ సామాజిక సేవలను అందిస్తూ విద్య, వైద్యం, యువత ను దృష్టిలో పెట్టుకొని ప్రజల కొరకు అహర్నిశలు వివిధ కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నామని భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్ని రంగాలలో కోహెడ ప్రజలకు తోడ్పాటును అందిస్తానని, మహానుభావుల ఆశయాలతో ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా వివిధ నాయకులు వక్తలు గవ్వ వంశీధర్ రెడ్డి గారి సేవలను కొనియాడారు వివిధ రకాల ధార్మిక కార్యక్రమాలను నిర్వహించి అదేవిధంగా వైద్య క్యాంపులను నిర్వహించి క్రీడలను ప్రోత్సహించే వివిధ రకాల టోర్నమెంట్ల నిర్వహణ మరియు వారి సేవలు గురించి అనితర సాధ్యమైన వారి కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా యువత పెడదోవన పోకుండా క్రమశిక్షణతో జీవితంలో ఎదగటానికి ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో ప్రాముఖ్యతనిస్తాయని భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎంతోమంది రాజకీయ నాయకులకు యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్ సంకల్ప సేవ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు, డా.. సిహెచ్ . దయాకర్ గవ్వ వంశిధర్ రెడ్డి యువసేన సభ్యులు పూసాల రాజశేఖర్

కలికోట రాహుల్ చారి రఘు యాదవ్ అవినాష్ వంశీ, నోమన్ అంజి మనీ తదితరులు పాల్గొన్నారుదజేసిన గవ్వ వంశీధర్ రెడ్డి

కోహెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి . హోరాహోరీ పోటీలో గెలుపొందిన మొదటి విజేత (విన్నర్) కోహెడ టీం కు 10000 నగదు మరియు ట్రోఫీ, రెండవ విజేత ( రన్నర్) రాయపోలు మండలం వడ్డేపల్లి టీం కు 5000 నగదు మరియు ట్రోఫీ అదేవిధంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు గవ్వ వంశీధర్ రెడ్డి గారి చేతుల మీదుగా నగదు పురస్కారం మరియు ట్రోఫీని అందించడం జరిగింది. ఈ సందర్భంగా గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తును నిర్ణయించే లక్ష్యంతో ముందుకు సాగాలని, ఎటువంటి దురలవాట్లకు లోనుకాకుండా సామాజిక స్పృహను కలిగి ఉండాలని క్రీడల్లో రాణించాలని తనవంతుగా క్రీడలను ప్రోత్సహించడానికి ఎప్పుడూ ముందు వరుసలో ఉంటానని, గత 20 ఏళ్లుగా యువతను ప్రోత్సహించడానికి క్రీడల్ని నిర్వహిస్తూ అప్రతిహతంగా ముందుకు సాగుతున్నామని ప్రజలకు గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ సామాజిక సేవలను అందిస్తూ విద్య, వైద్యం, యువత ను దృష్టిలో పెట్టుకొని ప్రజల కొరకు అహర్నిశలు వివిధ కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నామని భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్ని రంగాలలో కోహెడ ప్రజలకు తోడ్పాటును అందిస్తానని, మహానుభావుల ఆశయాలతో ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా వివిధ నాయకులు వక్తలు గవ్వ వంశీధర్ రెడ్డి గారి సేవలను కొనియాడారు వివిధ రకాల ధార్మిక కార్యక్రమాలను నిర్వహించి అదేవిధంగా వైద్య క్యాంపులను నిర్వహించి క్రీడలను ప్రోత్సహించే వివిధ రకాల టోర్నమెంట్ల నిర్వహణ మరియు వారి సేవలు గురించి అనితర సాధ్యమైన వారి కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా యువత పెడదోవన పోకుండా క్రమశిక్షణతో జీవితంలో ఎదగటానికి ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో ప్రాముఖ్యతనిస్తాయని భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎంతోమంది రాజకీయ నాయకులకు యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్ సంకల్ప సేవ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు, డా.. సిహెచ్ . దయాకర్ గవ్వ వంశిధర్ రెడ్డి యువసేన సభ్యులు పూసాల రాజశేఖర్

కలికోట రాహుల్ చారి రఘు యాదవ్ అవినాష్ వంశీ, నోమన్ అంజి మనీ తదితరులు పాల్గొన్నారు.



# భక్తి మార్గంలో సేవా స్ఫూర్తి.. శ్రీదేవి శరన్నవరాత్రుల్లో ఘనంగా ఒడిబియ్యం కార్యక్రమం

**- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలి**

**- పుస్తక రోహిణి, సరస్వతి పూజ, జమ్మి పూజ అమ్మవారి మహాన్న ప్రసాద వితరణ**



మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 17: భక్తి పారవశ్యం.. ఆధ్యాత్మిక సందడి.. సేవా స్ఫూర్తి నడుమ భారత్ నగర్లోని శ్రీ యోగి లింగేశ్వర ఆలయం వద్ద శ్రీదేవి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారి 36వ వార్షికోత్సవం, దసరా ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తి భావాన్ని, సేవా నిరతిని చాటిచెప్పింది.

ఈ సందర్భంగా భారత్ నగర్ కాలనీ మహిళలు మాట్లాడుతూ.. అన్నదానం అన్నింటికంటే గొప్ప దానమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. భక్తితో చేసే సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అమ్మవారి దివ్య కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

**ఆధ్యాత్మిక శోభతో ఆలయం.. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

అమ్మవారి 36వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, ప్రత్యేక అర్చనలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**అమ్మవారి కృప అందరిపై ఉండాలి**

దైవభక్తితో పాటు సేవాభావాన్ని చాటిచెప్పిన అన్నదాన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవకు ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు. శరన్నవరాత్రి మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

ఈ కార్యక్రమంలో భారత్ నగర్ కాలనీ మహిళలు,మానస, యామిని, శ్వేత, స్రవంతి, శ్రీదేవి, అంకిత, మాయ, పుష్పలత, స్వప్న, బాబితా, నీరజ, అర్చన,లత,అనిత రశ్మిత,సునంద,అరుణ,భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

---



## ఓం శ్రీ అసోసియేషన్స్ శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరు మంజుల రాజనర్స్

మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 17: - ఓం శ్రీ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల 36వ వార్షికోత్సవంలో భాగంగా ఈరోజు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరు మంజుల రాజనర్స్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా కడవేరు మంజుల రాజనర్స్ మాట్లాడుతూ... 36 ఏళ్లుగా ఓం శ్రీ అసోసియేషన్స్ వారు ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయం. అమ్మవారి ఆశీస్సులతో సిద్దిపేట ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను. అన్నదానం కంటే గొప్ప దానం మరొకటి లేదు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షిస్తున్నాను' అని అన్నారు. అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేసిన నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓం శ్రీ అసోసియేషన్ సభ్యులు, మహిళా భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఫార్మ్ ల్యాండ్, అక్రమ వెంచర్ మోసం

**ఈనెల 22న నిరాహారదీక్షకు అలిగే జీవన్**




మనూర్, అక్టోబర్ 17: నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఫార్మ్ ల్యాండ్ మరియు అక్రమ వెంచర్ పేరుతో జరుగుతున్న భారీ భూ మోసంపై పోరుకు బహుజన ఉద్యమా నేత , న్యాయ వాది అలిగే జీవన్ సిద్ధమయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న ఫార్మ్ ల్యాండ్ మరియు అక్రమ వెంచర్లపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న అంబేద్కర్ చౌక్ వద్ద నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు ప్రకటించారు.

శనివారం అంబేద్కర్ భవనం వద్ద విలేకరులతో మాట్లాడుతూ, నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అమాయక రైతుల నుండి తక్కువ ధరలో భూములు కొనుగోలు చేసి, అదే భూములను చిన్న చిన్న ప్లాట్లుగా విభజించి ఫార్మ్ ల్యాండ్ మరియు అక్రమ వెంచర్ పేరుతో ఎక్కువ ధరకు విక్రయిస్తూ కొన్ని యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయని ఆరోపించారు.

ఫార్మ్ ల్యాండ్ మరియు అక్రమ వెంచర్ నిర్వాహకులు ఎలాంటి డీటీసీపీ అనుమతులు, పంచాయతీ అనుమతులు, రెవెన్యూ అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్లు వేసి, ఒకే ప్లాట్ ను ఇద్దరికి, ముగ్గురికి అమ్ముతున్నారని, నకిలీ పత్రాలతో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఫార్మ్ ల్యాండ్ మరియు అక్రమ వెంచర్ మోసాల వల్ల రైతులు, ప్లాట్లు కొన్న బాధితులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఫార్మ్ ల్యాండ్ మరియు అక్రమ వెంచర్ వ్యవహారంపై రెవెన్యూ, పంచాయతీ, రిజిస్ట్రేషన్ శాఖల ఉన్నతాధికారులతో సంయుక్త విచారణ జరిపించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత ఫార్మ్ ల్యాండ్ మరియు అక్రమ వెంచర్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుల డబ్బు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆపేది లేదని, ఫార్మ్ ల్యాండ్ మరియు అక్రమ వెంచర్ మోసాలపై జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ నిరాహారదీక్షకు ప్రజలు, యువత, రైతులు, వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలిపి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

---

# దుర్గమ్మకు ఘనంగా మహాలక్ష్మి హోమం..

**భక్తులకు అన్నప్రసాద వితరణ చేసిన గోవర్ధన్ గౌడ్.**

**ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు : కాటా. సుధా శ్రీనివాస్ గౌడ్.**





గుమ్మడిదల ( మనం న్యూస్ ) అక్టోబర్ 17 : గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో దోమడుగు మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి హోమాన్ని అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు. దోమడుగు గ్రామంలో గత పది సంవత్సరాల నుండి విరామం లేకుండా గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా. సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల తహసీల్దార్ పరమేశం, ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి. శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని. కుమార్ గౌడ్, గుమ్మడిదల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్ట. నరసింగరావు, జన్నారం మాజీ ఎంపీపీ దమ్మగొని. రవీందర్ గౌడ్, బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మద్ది. ప్రతాప్ రెడ్డి, గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మద్ది. వీరారెడ్డి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, సి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చిమ్ముల. గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ- నిర్మలా జగ్గారెడ్డి

**సదాశివపేట, సంగారెడ్డి కలెక్టరేట్ లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి.**

సంగారెడ్డి అక్టోబర్ 17 మనం న్యూస్ ప్రతినిధి : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్లో అన్ని శాఖల ఉద్యోగులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు.

రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు బతుకమ్మల చుట్టూ వలయంగా ఏర్పడి ఉత్సాహంగా ఆడిపాడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన బతుకమ్మ పాటలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని చేకూర్చాయి. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంగీత, డి ఎం హెచ్ ఓ లలితా దేవి,





కలెక్టరేట్ లోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు

సదాశివపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సదాశివపేట లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లోనూ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతిని పూజించే అరుదైన పూల పండుగ బతుకమ్మ తెలంగాణకు ప్రత్యేకమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఈ పండుగ చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుకా చిరు, కౌన్సిలర్ లు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



వర్గల్ అక్టోబర్ 17 (మనం న్యూస్): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ విద్యా సరస్వతి క్షేత్రంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చంద్రశేఖర్ శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.

ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారంలోభక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితులు అమ్మవారికి విశేష పూజలు, కుంకుమార్చనలు, ప్రత్యేక అభిషేకాలు, చండీ హోమం ఘనంగా నిర్వహించారు.

అమ్మవారి మహాలక్ష్మీ అలంకార దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లను చేసి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాలను అందజేశారు.

### జహీరాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి

# ముస్లిం మైనార్టీలకు కేటాయించాలి

**వైస్ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధినేతలకు ఆ పార్టీ మైనార్టీ నాయకుడి విజ్ఞప్తి**



జహీరాబాద్ అక్టోబరు 17 మనం న్యూస్: జహీరాబాద్ నియోజకవర్గంలోని జహీరాబాద్, న్యాల్ కల్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి మండలాల తోపాటు జహీరాబాద్, కోహీర్ పట్టణాల్లో కలిపి సుమారు లక్షాపై చిలుకు ముస్లిం మైనార్టీల ఓట్లు ఉన్న నేపథ్యంలో జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిని ముస్లిం మైనార్టీలకి కేటాయించాలని, వైస్ ఛైర్మన్ పదవి బీసీ సామాజికవర్గానికి చెందిన వారికి ఇవ్వాలని ఆ పార్టీ ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ అయూబ్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు వివిధ వర్గాలకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి దక్కినందున, సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఈసారి ముస్లిం మైనార్టీకి ఛైర్మన్ పదవి, బీసీ వర్గానికి వైస్ చైర్మన్ పదవి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ, ముస్లిం మైనార్టీలు, బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఈ ప్రాం మైనార్టీ ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి ఎప్పటి జహీరాబాద్ కానిస్టెన్సీ మైనార్టీ ప్రజలు అండగా నిలవడం ఆనవాయితీగా వస్తోందని వారు గుర్తు చేశారు.గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వల్ప మెజార్టీతో ఓడిపోవడం జరిగింది.అందుకు జహీరాబాద్ మైనార్టీ ప్రజలు.అదే విధంగా గత లోక్ సభ ఎన్నికల్లో తగిన ప్రాతినిధ్యం వహించి. జహీరాబాద్ లోక్ సభ సభ్యులు నీ గెల్పించుకోవడం జరిగిందని వారు గుర్తు చేశారు. ముస్లిం మైనారిటీల జనాభా ప్రాతిపదికన మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఇవ్వాలని ఆయన డిమాండు చేశారు.



## దోమడుగులో హిందూ ధర్మ వాహిని ఆధ్వర్యంలో కుంకుమార్చన

గుమ్మడిదల ( మనం న్యూస్ ) అక్టోబర్ 17 : గుమ్మడిదల మున్సిపల్ పరిధి దోమడుగు గ్రామం హిందూ ధర్మ వాహిని ఆధ్వర్యంలో కుంకుమార్చన, అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తిని చాటుకున్న భక్తులందరికీ, ఆర్థిక సహకారం అందించిన దాతలకు, శ్రమించిన కమిటీ సభ్యులకు, వాలంటీర్లకు, ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని నిర్వాహకులు హిందూ ధర్మ వాహిని కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ దినదినాభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.




## కాంగ్రెస్ మైనారిటీ సెల్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడిగా ఎండీ ఆతిఫ్ నియామకం

**- నియామక ఉత్తర్వులు అందజేసిన సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పూజల హరికృష్ణ**

మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 17: సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ ఆతిఫ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మైనారిటీ సెల్ చైర్మన్ అబ్దుల్లా సొహైల్, సిద్దిపేట జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు రషద్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

శుక్రవారం సిద్దిపేటలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ చేతుల మీదుగా జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు రషద్ నియామక పత్రాన్ని ఎండీ ఆతిఫ్ కు అందజేశారు.

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఎండీ ఆతిఫ్ ను పార్టీ నాయకులు, శ్రేణులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, మైనారిటీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆత్మా కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ చాంద్ పాషా, షాబుద్దీన్, వహాబ్, అజ్మత్, జనార్ధన్ రెడ్డి, ప్రభాకర్, పాతకోట రమేష్, దస్తగిరి, షన్నా, అన్వార్, ఆసిఫ్, ఫిరోజ్, ఫారూఖ్, ఫైసల్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో ఆధునిక పోకడలు

**సంప్రదాయానికి కొత్త సవాళ్లు!**
**డీజే హోరులో జానపద గేయాలకు ప్రాధాన్యం తగ్గుతోందా?**
**ప్రకృతి, సంస్కృతి, ఆధునికత మధ్య సమతుల్యతే కీలకం**

నంగునూరు, అక్టోబరు 17 మనం న్యూస్ :- సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ కాలానుగుణంగా కొత్త రూపాలను సంతరించుకుంటోంది. ఆధునిక హంగులు, డీజేలు, సామాజిక మాధ్యమాల సందడి వేడుకలకు ఆకర్షణను పెంచుతున్నప్పటికీ, కొన్ని చోట్ల సంప్రదాయ బతుకమ్మ పాటలు, జానపద కళలు, ప్రకృతితో ముడిపడిన ఆచారాలకు ప్రాధాన్యం తగ్గుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా వేడుకలు నిర్వహిస్తూనే, బతుకమ్మ అసలు స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ప్రకృతితో పెనవేసుకున్న పూల పండుగ**

బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదు.. ప్రకృతితో తెలంగాణ ప్రజలకు ఉన్న అనుబంధానికి ప్రతీక. తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి స్థానిక పూలతో బతుకమ్మలను పేర్చడం, మహిళలు సమూహాలుగా చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటలాడటం ఈ పండుగ ప్రత్యేకత. కుటుంబ సభ్యులు, ఆడపడుచులు కలిసి వేడుకల్లో పాల్గొనడం ద్వారా సామాజిక బంధాలు బలపడతాయి.

తరతరాలుగా మౌఖికంగా అందుతున్న బతుకమ్మ పాటల్లో తెలంగాణ యాస, పల్లె జీవనం, మహిళల అనుభవాలు, సామాజిక సంబంధాలు ప్రతిబింబిస్తాయి. అందుకే బతుకమ్మను ఒక పండుగగానే కాకుండా తెలంగాణ జానపద సాంస్కృతిక వారసత్వంగా భావించాలి. నేటి బతుకమ్మ వేడుకల్లో డీజేలు, సినిమా పాటలు, భారీ సౌండ్ సిస్టమ్లు కొన్ని ప్రాంతాల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. యువత ఉత్సాహంగా పాల్గొనడం, కొత్త తరాలు పండుగకు చేరువ కావడం సానుకూల పరిణామమే. అయితే ఆధునిక సంగీతానికే అధిక ప్రాధాన్యం లభించి, సంప్రదాయ గేయాలు వెనుకబడితే సాంస్కృతిక వారసత్వం క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. డీజేల వినియోగంలో సమతుల్యత పాటించడం అవసరం. వేడుకల్లో సంప్రదాయ బతుకమ్మ పాటలకు ప్రత్యేక సమయం కేటాయించాలి. స్థానిక జానపద కళాకారులను ప్రోత్సహించాలి. శబ్ద కాలుష్యం వల్ల ప్రజలకు, వృద్ధులకు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆధునికత పండుగకు ఆకర్షణను జోడించాలి తప్ప, దాని మూలాలను మరుగునపరచకూడదు.



**ఆర్భాటం కంటే ఆత్మీయతే ముఖ్యం**

సామాజిక మాధ్యమాల ప్రభావంతో బతుకమ్మ వేడుకల్లో ఫొటోలు, వీడియోలు, ప్రత్యేక అలంకరణలు, పోటీ ప్రదర్శనలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందంగా బతుకమ్మలను అలంకరించడం, సామూహిక వేడుకలు నిర్వహించడం పండుగకు ప్రచారం కల్పిస్తున్నాయి. అయితే ప్రదర్శన, పోటీ, ఆర్భాటాలే ప్రధానమైతే పండుగ వెనుక ఉన్న సామాజిక సందేశం మరుగునపడే అవకాశం ఉంది. ఎవరి బతుకమ్మ పెద్దది, ఎవరి అలంకరణ ఆకర్షణీయమైనది అనే పోటీ కంటే మహిళల ఐక్యత, ప్రకృతి పట్ల కృతజ్ఞత, పరస్పర ఆత్మీయతకు ప్రాధాన్యం ఇవ్వాలి. పండుగ గొప్పతనం ఖర్చులోనో, హంగుల్లోనో కాకుండా అందరినీ కలిపే సామూహిక స్ఫూర్తిలో ఉందని గుర్తించాలి.

**పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం**

ప్రకృతితో ముడిపడిన బతుకమ్మ పండుగ పర్యావరణ పరిరక్షణకు కూడా సందేశాన్నివ్వాలి. స్థానిక పూలను వినియోగించడం, అవసరానికి మించి పూల సేకరణను నివారించడం, ప్లాస్టిక్ అలంకరణలను తగ్గించడం వంటి చర్యలు చేపట్టాలి. బతుకమ్మ నిమజ్జనం అనంతరం చెరువులు, కుంటల్లో ప్లాస్టిక్, థర్మాకోల్, ఇతర వ్యర్థాలు పేరుకుపోకుండా చూడాలి. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయడం, వ్యర్థాలను సేకరించి సక్రమంగా తొలగించడం స్థానిక సంస్థలతో పాటు ప్రజల బాధ్యత కూడా. పర్యావరణ హితమైన వేడుకల ద్వారా బతుకమ్మ పండుగలోని ప్రకృతి ప్రేమను ఆచరణలో చూపించవచ్చు.

**సంప్రదాయ పరిరక్షణలో యువత భాగస్వామ్యం**

బతుకమ్మ సంస్కృతిని భావితరాలకు అందించడంలో యువత కీలక పాత్ర పోషించాలి. పాఠశాలలు, కళాశాలల్లో సంప్రదాయ పాటల పోటీలు, జానపద కళా ప్రదర్శనలు నిర్వహించాలి. పెద్దల నుంచి పాత బతుకమ్మ పాటలను సేకరించి డిజిటల్ రూపంలో భద్రపరచాలి. వాటి అర్థాలను కొత్త తరాలకు వివరించాలి. గ్రామాలు, పట్టణాల్లో నిర్వహించే ఉత్సవాల్లో స్థానిక కళాకారులకు అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వం, సాంస్కృతిక సంస్థలు, యువజన సంఘాలు సమన్వయంతో పనిచేస్తే సంప్రదాయాలకు మరింత ప్రాచుర్యం లభిస్తుంది. సామాజిక మాధ్యమాలను కూడా జానపద గేయాల ప్రచారానికి, తెలంగాణ సంస్కృతి విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగించుకోవచ్చు.

**మార్పును ఆహ్వానిద్దాం.. మూలాలను కాపాడుకుందాం!**

కాలంతో పాటు పండుగల నిర్వహణలో మార్పులు రావడం సహజం. బతుకమ్మ వేడుకల్లోనూ ఆధునికతకు చోటుండాలి. అయితే ఆ మార్పుల మధ్య ప్రకృతి పట్ల ప్రేమ, జానపద గేయాల మాధుర్యం, మహిళల ఐక్యత, తెలంగాణ సంస్కృతి ప్రత్యేకత నిలిచివుండాలి.

తంగేడు పూల పరిమళం, బతుకమ్మ పాటల మాధుర్యం, మహిళల సామూహిక ఉత్సాహం కలిసినప్పుడే ఈ పండుగ అసలైన వైభవం ప్రతిబింబిస్తుంది. ఆధునికతను ఆహ్వానిస్తూనే సంప్రదాయాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత.

# గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో ధర్నా

**దిగ్వాల్లో తాగునీటి తీవ్ర సంక్షోభం-రోడ్డెక్కిన ప్రజలు**
**పైరామల్ హెల్త్కేర్ కంపెనీకి ట్యాంకర్ల ద్వారా భూగర్భ జలాల తరలింపుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు**
**నీటి దోపిడీని వెంటనే నిలిపివేయాలని డిమాండు**




జహీరాబాద్ అక్టోబరు 17 మనం న్యూస్:: జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామంలో తాగునీటి కొరత తీవ్రరూపం దాల్చింది. ఒకవైపు గ్రామ ప్రజలు కనీస అవసరాలకు కూడా నీటిని పొందేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, మరోవైపు బోర్వెల్ల నుంచి భూగర్భ జలాలను ట్యాంకర్ల ద్వారా పైరామల్ హెల్త్కేర్ కంపెనీకి తరలిస్తున్నారనే ఆరోపణలపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రజలు ఆందోళనకు దిగుతూ సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని భూగర్భ జలాల తరలింపును నిలిపివేయాలని డిమాండు చేశారు.స్థానికుల వివరాల ప్రకారం దిగ్వాల్ గ్రామంలో భూగర్భ జలాల మట్టం ఇప్పటికే క్రమంగా తగ్గిపోతోంది. తాగునీటితో పాటు రోజువారీ అవసరాలకు కూడా నీటిని పొందడం కష్టంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో బోర్వెల్ల నుంచి పెద్ద మొత్తంలో నీటిని తోడుతూ ట్యాంకర్ల ద్వారా పారిశ్రామిక అవసరాల కోసం తరలించడం గ్రామ ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గ్రామ ప్రజలు తాగునీటి కోసం ఒక్కో చుక్క నీటి కోసం ఇబ్బందులు పడుతున్నప్పుడు పారిశ్రామిక అవసరాల కోసం భూగర్భ జలాలను తరలించేందుకు అనుమతి ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని సంబంధిత నీటిపారుదల, గ్రౌండ్ వాటర్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులను ప్రజలు కోరారు. పైరామల్ హెల్త్కేర్ కంపెనీకి ట్యాంకర్ల ద్వారా భూగర్భ జలాలను సరఫరా చేసేందుకు సంబంధిత శాఖల నుంచి అధికారిక అనుమతి ఉందా లేదా అనే విషయాన్ని అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అనుమతి ఉంటే దాని నిబంధనలు ఏమిటి, రోజుకు ఎంత పరిమాణంలో నీటిని బోర్వెల్ల నుంచి తోడి కంపెనీకి తరలిస్తున్నారు అనే వివరాలను కూడా ప్రజలకు వెల్లడించాలని కోరారు.

భూగర్భ జలాల వినియోగానికి సంబంధించిన చట్టాలు, వాల్టా నిబంధనలు పూర్తిగా అమలవుతున్నాయా? లేదా? అనే అంశంపై కూడా ప్రజలు ప్రశ్నలు లేవనెత్తారు. అనుమతి లేకుండా లేదా నిర్ణయించిన పరిమితులకు మించి భూగర్భ జలాలను తోడుతున్నట్లయితే వెంటనే అడ్డుకోవాలని వారు కోరారు. ఇలాంటి చర్యలు కొనసాగితే భవిష్యత్తులో దిగ్వాల్తో పాటు పరిసర ప్రాంతాల్లో తాగునీటి సమస్య మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

తక్కువ వర్షపాతం, వాతావరణ మార్పుల ప్రభావంతో ఇప్పటికే ప్రాంతంలోని భూగర్భ జలవనరులపై ఒత్తిడి పెరిగిందని స్థానికులు తెలిపారు. ఈ పరిస్థితుల్లో పెద్ద మొత్తంలో భూగర్భ జలాలను పారిశ్రామిక అవసరాల కోసం నిరంతరం తరలిస్తే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. నీటి వనరులు పరిమితమైనవని, వాటి వినియోగంలో స్థానిక ప్రజల ప్రాథమిక అవసరాలకు, ముఖ్యంగా తాగునీటికి, ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండు చేశారు.ఆందోళనకారులు సంబంధిత అధికారులు వెంటనే దిగ్వాల్ గ్రామాన్ని సందర్శించి ట్యాంకర్లలో నీటిని నింపుతున్న ప్రాంతాలను పరిశీలించాలని కోరారు. బోర్వెల్లకు అనుమతులు ఉన్నాయా?, ఎంత పరిమాణంలో నీటిని తోడుతున్నారు, రోజుకు ఎన్ని ట్యాంకర్లు నీటిని తరలిస్తున్నాయి, కంపెనీకి నీటిని ఏ విధంగా సరఫరా చేస్తున్నారు అనే అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

విచారణలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై, సంబంధిత సంస్థపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. స్థానిక ప్రజల ప్రాథమిక అవసరాలకే నీటి వనరులపై మొదటి హక్కు ఉందని వారు స్పష్టం చేశారు. ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న సమయంలో పారిశ్రామిక అవసరాల కోసం పెద్ద మొత్తంలో నీటిని తరలించే వ్యవహారాన్ని నిర్లక్ష్యం చేయరాదని అన్నారు.

తమ డిమాండ్లపై అధికారులు వెంటనే స్పందించకపోతే, తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు భూగర్భ జలాల తరలింపును నిలిపివేయకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని స్థానిక ప్రజలు హెచ్చరించారు. దిగ్వాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూగర్భ జలవనరుల పరిరక్షణకు ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండు చేశారు. ఈ మేరకు స్థానికులు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వర్గల్ అక్టోబర్ 17 మనం న్యూస్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన వర్గల్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి గౌరారం ఎస్ ఐ జె. ఆరోగ్యం తెలిపిన వివరాల ప్రకారం వర్గల్ గ్రామం అనంతకుంట చెరువు సమీపంలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. శాకారం గ్రామానికి చెందిన తంగెళ్లపల్లి శ్రీనివాస చారి (51) తన స్కూటీపై మెదోజీ పెంట చారితో కలిసి వర్గల్ వైపు వెళ్తుండగా, ఎదురుగా వచ్చిన మారుతి 800 కారు డ్రైవర్ అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా కారు నడిపి స్కూటీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇద్దరూ గాయపడగా, చికిత్స పొందుతూ శ్రీనివాస చారి రాత్రి 10:30 గంటల సమయంలో మృతి చెందాడు. పెంట చారికి స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి కుమారుడు వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు గౌరారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పూల పండుగ బతుకమ్మ...
# తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం!



**పల్లె మట్టి పరిమళం నుంచి ప్రపంచ వేదికల వరకు... తరతరాల అనుబంధాలకు సజీవ సాక్ష్యం 'తెలంగాణ బతుకమ్మ పండుగ వచ్చింది... తెగ సంబరం తెచ్చింది... గతకాల జ్ఞాపకాలే గుండెను నింపింది... గొంతు పాటై పాడింది...'**

మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 17: 'రామ రామ ఉయ్యాలో...' అంటూ మొదలయ్యే జానపద రాగాలు... 'ఆటలాడవే చెల్లి బతుకమ్మ... పాట పాడవే తల్లి...' అంటూ సాగే ఆత్మీయ గీతాలు... ఇవన్నీ కలగలిపితే మన కళ్ల ముందు ఆవిష్కృతమయ్యేది తెలంగాణ పల్లె సంస్కృతి. మనసును మురిపించే పూల సౌందర్యం, మమతను పంచే ఆడపడుచుల ఆత్మీయత, ప్రకృతిని దైవంగా భావించే ఆరాధన... ఈ మూడింటి సమ్మేళనమే బతుకమ్మ పండుగ!

తెలంగాణ నేలపై పూసే ప్రతి పువ్వుకూ ఓ ప్రత్యేకత ఉంది. ప్రకృతిలో వికసించే పూలను కేవలం అందానికి ప్రతీకలుగా కాకుండా, దైవ స్వరూపాలుగా భావించి పూజించే గొప్ప సంప్రదాయం మన తెలంగాణ సంస్కృతిలో అంతర్లీనంగా ఉంది. ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణంతో మమేకం కావడం, కుటుంబ బంధాలను పదిలపరచుకోవడం, ఆడపడుచుల ఆత్మీయతను చాటుకోవడం... ఇలా ఎన్నో జీవన విలువలను తనలో ఇముడ్చుకున్న అపురూపమైన పండుగ బతుకమ్మ.

**పూల సోయగంలో పల్లె జ్ఞాపకాలు!**

తెల్లవారుజామునే నిద్రలేచి, చేతిలో గంప పట్టుకొని చేల గట్లకు, కంచెల దగ్గరకు వెళ్లే మహిళలు... ప్రకృతి ఒడిలో సహజంగా వికసించిన తంగేడు, గునుగు, కట్ల, బంతి, చామంతి తదితర పూలను ప్రేమగా సేకరించుకొచ్చే దృశ్యాలు... నాటి తెలంగాణ పల్లె జీవితానికి మధురమైన జ్ఞాపకాలు.

ఇంటి వాకిట్లో చాప పరిచి, తెచ్చిన పూలను రంగులవారీగా పేర్చడం... తాంబాళాల్లో అందంగా అమర్చడం... గుమ్మడి ఆకులు, పసుపు ముద్ద, కుంకుమ బొట్లతో గౌరమ్మను అలంకరించడం... ఆడపడుచులంతా మనసారా బతుకమ్మను పేర్చి పూజించడం... ఇవన్నీ ఒక పండుగకు సంబంధించిన ఆచారాలు మాత్రమే కావు. తరతరాలుగా మహిళలు తమ అనుభవాల నుంచి నేర్చుకొని, తరువాతి తరాలకు అందిస్తున్న సాంస్కృతిక సంపద.

ప్రతి పువ్వులో ప్రకృతి పరిమళం... ప్రతి అలంకరణలో అమ్మతనం... ప్రతి పాటలో పల్లె జీవితం... ప్రతి ఆచారంలో మన పూర్వీకుల జీవన తాత్విక కనిపిస్తాయి.

**బొడ్డెమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు...**

బొడ్డెమ్మతో మొదలై, ఎంగిలిపూల బతుకమ్మతో పండుగ సందడి ఊపందుకొని, తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో కొనసాగి, సద్దుల బతుకమ్మతో పరిపూర్ణతను సంతరించుకునే ఈ వేడుకలో ప్రతి రోజుకూ ఓ ప్రత్యేకత ఉంది.

రోజుకో రూపంలో పూలను పేర్చి, గౌరమ్మను కొలుస్తూ, సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు జరుపుకునే ఈ ఉత్సవం భక్తిభావానికి మాత్రమే పరిమితం కాదు. ప్రకృతితో మనిషికి ఉన్న విడదీయలేని బంధాన్ని గుర్తుచేస్తుంది.

**ఊరి బురుజు దగ్గర... ఆడపడుచుల ఆటపాటల సందడి!**

ఊరి నడిబొడ్డున ఉన్న బురుజు దగ్గర మహిళలంతా ఒకచోట చేరితే ఆ వాతావరణమే మారిపోతుంది. రంగురంగుల కొత్త చీరలు, చేతులకు గాజులు, ముఖాలపై చిరునవ్వులు, అడుగుల్లో ఉత్సాహం... ఒకరి బతుకమ్మను మరొకరు మెచ్చుకుంటూ, వలయాకారంలో చేరి చప్పట్లతో పాటలు పాడుతూ ఆడే ఆటలు చూడముచ్చటగా ఉంటాయి.

ఆ వలయంలో వయసుతో సంబంధం ఉండదు. చిన్నా పెద్దా తేడా ఉండదు. కులమత భేదాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఆనందాన్ని పంచుకుంటారు.

**బతుకుదెరువు కోసం దూరమైనా... బతుకమ్మ కోసం సొంతూరికి!**

జీవనోపాధి కోసం తెలంగాణ బిడ్డలు ఎక్కడెక్కడికో వెళ్లారు. అయినా మనసులోని ఊరి జ్ఞాపకాలు మాత్రం చెరిగిపోవు. బతుకమ్మ పండుగ రాగానే ఆ జ్ఞాపకాలన్నీ ఒక్కసారిగా మేల్కొంటాయి. అందుకే బతుకమ్మ కేవలం పూల పండుగ కాదు... బంధాలను మళ్లీ కలిపే పండుగ.

**చెరువే గంగమ్మ... పూలే ప్రకృతి ప్రసాదం!**

తొమ్మిది రోజుల పూజల అనంతరం సద్దుల బతుకమ్మ రోజున మహిళలంతా తమ బతుకమ్మలను తీసుకొని చెరువుల వద్దకు చేరుకుంటారు. చెరువును గంగమ్మగా భావించి బతుకమ్మను నిమజ్జనం చేసే ఆచారం ప్రకృతిని దైవంగా భావించే మన సంస్కృతికి ప్రతీక.

'పోయిరా బతుకమ్మ... పోయిరావమ్మా... మళ్లీ వచ్చే ఏడాది మా ఇంటికి రావమ్మా...' అంటూ మహిళలు పాడే వీడ్కోలు పాటలో ఎంతటి ఆత్మీయత దాగి ఉందో!

**పల్లె నుంచి పట్నం దాటి... ప్రపంచం నలుమూలలకు!**

ఒకప్పుడు తెలంగాణ పల్లెల్లో ప్రత్యేకంగా కనిపించే బతుకమ్మ సంబరాలు నేడు పట్టణాలకు, నగరాలకు విస్తరించాయి. విదేశాల్లో నివసిస్తున్న ప్రవాస తెలంగాణీయులు సైతం ఈ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

**బతుకమ్మ బతుకుల పండుగ... తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక!**

బతుకమ్మ అంటే పూలను పేర్చి పూజించడం మాత్రమే కాదు. అది తెలంగాణ మహిళల ఆత్మగౌరవం. అది పల్లె జీవన వైభవం. అది ప్రకృతి పట్ల కృతజ్ఞత.

మన పిల్లలకు ఈ సంప్రదాయాన్ని పరిచయం చేద్దాం. మన జానపద పాటలను కాపాడుకుందాం. మన చెరువులను సంరక్షించుకుందాం.

ఎందుకంటే... బతుకమ్మ అంటే పూలలో కనిపించే దేవత మాత్రమే కాదు... మన బతుకుల్లో పరిమళించే సంస్కృతి!

బతుకమ్మ అంటే ఒక పండుగ కాదు... తెలంగాణ నేల గుండెల్లో తరతరాలుగా పలికే జీవన గీతం!

**దేవులపల్లి భూపతి**
ఎం.ఏ., డి.ఎడ్., గేయ రచయిత, జర్నలిస్ట్
9642228313



# టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన నీలం మధు

**– గ్రాడ్యుయేట్ ఎన్నికలపై పలు కీలక సూచనలు చేసిన టీపీసీసీ చీఫ్**

పటాన్ చెరు, అక్టోబర్ 17 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్(టిపిసిసి) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం నార్సింగిలోని ఆయన నివాసంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువతో సత్కరించారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల ఎన్నికలలో ఓటర్ నమోదు ప్రక్రియ తదితర అంశాలపై కీలక సూచనలు చేసి కష్టపడి పనిచేయాల్సిందిగా సూచించినట్టు నీలం మధు తెలిపారు.

# వైభవంగా బతుకమ్మ సంబరాలు!

**పూల పండుగలో మహిళల ఆటపాటలు.. గ్రామంలో పండుగ సందడి**

కంది, అక్టోబర్ 17 (మనం న్యూస్): సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని ఇంద్రకరణ్ గ్రామంలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని మహిళలు, యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ దుస్తుల్లో వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటలు ఆడుతూ గ్రామంలో పండుగ సందడిని నింపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతిబింబంగా నిలుస్తుంది. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, ఆడపడుచులంతా ఒక్కచోట చేరి జరుపుకునే ఈ పండుగ గ్రామీణ జీవనంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఇంద్రకరణ్లో జరిగిన వేడుకలు తెలంగాణ పూల పండుగ వైభవాన్ని చాటిచెప్పాయి.







# ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎంఎల్సి శ్రీపాల్ రెడ్డి

**అభినందించిన పిఆర్ టియు టిఎస్ జహీరాబాద్ అర్బన్ శాఖల నాయకులు**

జహీరాబాద్ అక్టోబరు 17 మనం న్యూస్: పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర కార్యవర్గంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలుగా ఎన్నికైన జి మేరినాకు (జడ్ పిహెచ్ ఎస్ జహీరాబాద్ పిఆర్ టియు టిఎస్ సభ్యురాలు) శనివారంనాడు జిల్లా కేంద్రమైన నల్గొండ పట్టణంలో ఎంఎల్సీ శ్రీపాల్ రెడ్డి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ అర్బన్ శాఖ పక్షాన జి మేరినాకు హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలుగా ఎన్నిక కావడానికి సహకరించిన పిఆర్ టియు టిఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల మాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్ రెడ్డి,జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టరు తులసిరామ్ రాథోడ్ లకు కూడా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి కాలనీలో ఘనంగా అన్నదానం

- శ్రీదేవి శరన్నవరాత్రులలో లక్ష్మీదేవిగా అమ్మవారి దర్శనం
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్



అమీన్పూర్, అక్టోబర్ 17(మనం న్యూస్) : బీరంగూడ డివిజన్ పరిధిలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిప్రపత్తులతో, అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 7వ రోజున అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవి దివ్య అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన విశేష పూజలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ విచ్చేసి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మల్లారెడ్డి కాలనీలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ స్వయంగా ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ... లోకపావని అయిన శ్రీ మహాలక్ష్మీదేవి కటాక్షం ప్రజలందరిపై నిండుగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని, అమ్మవారి కృపతో ప్రతి కుటుంబంలోనూ ఆనందం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ... ప్రజల సమస్యలు, అవసరాల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ 'నేనున్నాను' అంటూ ముందుండి నడిపించే నందారం నరసింహ గౌడ్ సేవాతత్పరత ఎనలేనిదని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.జి యువసేన సభ్యులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## అమీన్పూర్లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

- శ్రీ కాలరాత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్

అమీన్పూర్, అక్టోబర్ 17 (మనం న్యూస్) : అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కిష్టారెడ్డిపేట, దుర్గానగర్, మల్లారెడ్డి, మంజీరా, భవానీపురం, జయలక్ష్మినగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ కాలరాత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాతకు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయాలు, పూజా మండపాలు భక్తులతో సందడిగా మారాయి. అమ్మవారి దర్శనం కోసం తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం ఆయా కాలనీల్లో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాలనీల్లో నెలకొన్న ఆధ్యాత్మిక సందడి, భక్తుల ఉత్సాహం పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి. దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, కాలనీల ప్రజల మధ్య ఐక్యత, ఆత్మీయతను బలోపేతం చేస్తున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటుండటంతో ఆయా ప్రాంతాల్లో ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.



# రేగోడ్లో ప్రభుత్వ ఉద్యోగుల చదరంగ పోటీలు

- విజేతగా అరుణ్ కుమార్..
- రన్నరప్గా సందీప్
- ఉద్యోగుల్లో ఐక్యత, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం: నాయకులు





మనం న్యూస్ రేగోడ్ అక్టోబర్ 17 : ప్రభుత్వ ఉద్యోగుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు, వారిలో ఐక్యతా భావం, స్నేహసంబంధాలు, క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో టీజీఈజేఏసీ, టీఎన్జీవోస్ అల్లాదుర్గ్ యూనిట్ ధర్మచందర్ ఆధ్వర్యంలో రేగోడ్లో ప్రభుత్వ ఉద్యోగులకు చదరంగ పోటీలను నిర్వహించారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ పోటీల్లో ఉద్యోగులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

ఈ కార్యక్రమానికి టీఎన్జీవోస్ అధ్యక్షులు, టీజీఈజేఏసీ చైర్మన్ దొంత నరేందర్, టీఎన్జీవోస్ మెదక్ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఫజలోద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

రేగోడ్ పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్కు ప్రథమ స్థానం గా నిలిచారు.

చదరంగ పోటీల్లో రేగోడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ విజేతగా నిలవగా, అల్లాదుర్గ్ ఐసీడీఎస్ సీనియర్ అసిస్టెంట్ సందీప్ రన్నరప్గా నిలిచారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలను ముఖ్య అతిథులు, నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు కిషన్, రేగోడ్ సర్పంచ్ పర్వీన్ సుల్తానా చోటుమియా, మాజీ సర్పంచ్ మన్నె భాస్కర్, మాజీ ఎంపీటీసీ మన్నె నరేందర్, వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫాజిల్, కల్లేటి శ్రీధర్ గుప్తా, వార్డు సభ్యుడు పూర్ణ చందర్, రేగోడ్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాచోటి సుభాష్, మాజీ ఎంపీటీసీ అనిత రామ గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ శ్యాం రావు కులకర్ణి బీఆర్ఎస్ నాయకులు సుంకే రమేష్, శ్యాంరాయినోళ్ల సంతోష్ రావు, కాంగ్రెస్ యువ నాయకుడు చక్రపాణి, నోబుల్ యూత్ అధ్యక్షుడు శంకరంపేట నరేష్, తదితరులు పాల్గొన్నారు. వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# శక్తిస్వరూపిణి జగన్మాత ఆశీస్సులతో...

- ప్రకృతి సహకరించాలి -కరువు కాటకాలు తొలగిపోవాలి
- దేవీనవరాత్రోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన జహీరాబాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుభాష్ రాథోడ్
- పీపీ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసిన నవరాత్రోత్సవాల కమిటీ సభ్యులు



జహీరాబాద్ అక్టోబరు 17 మనం న్యూస్: దేవీ నవరాత్ త్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారంనాడు శక్తి స్వరూపిణి అయిన జగన్మాతను తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే పవిత్ర పండుగను ఎంతో ఏడురోజుల నుంచి అత్యంత భక్తిశ్రద్ధలతో వైభోవపేతంగా, ఘనంగా జరుపుకొంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశ్వయుజ మాసం శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు ఈ పూజలు నిర్వహిస్తారని స్థానిక కోర్టు పబ్లిక్ ప్రసిక్యూటర్ సుభాష్ రాథోడ్ అన్నారు. పట్టణంలోని భవాని మందిర్ రోడ్డు పక్కన గల డిసీఎంఎస్ కాంప్లెక్సు ఆవరణలో పెద్ద ఎక్కెల్లి (జహీరాబాద్) హిందూ ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి నవరాత్రి పూజలో భాగంగా స్థానిక కోర్టు పిపి సుభాష్ రాథోడ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పిపి సుభాష్ రాథోడ్ మాట్లాడుతూ అమ్మవారి దివ్య ఆశీస్సులతో లోకా కళ్యాణం జరిగి ప్రకృతి సహకరించాలని, కరువు కాటకాలు తొలగిపోవాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, రైతులు పాడిపంటలతో కళకళలాడాలని, వ్యాపారస్తులు మంచి వ్యాపారం జరిగి, మంచి లాభాలు గడించాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కరువు కాటకాల నుండి బయటపడాలని, రాబోయే రోజుల్లో జహీరాబాద్ ప్రాంతానికి అంతా శుభం కలగాలని ఆయన అభిలషించారు.నవరాత్రి ఉత్సవాల్లో తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని భక్తి భావంతో అన్నారు. పూజల అనంతరం నిర్వాహకులు పిపి సుభాష్ రాథోడ్ దంపతులకు శాలువాకప్పి, ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టరు శశిరేఖ, అభ్యంత్ రాథోడ్, శేఖాపూర్ తండా సర్పంచి కేతావత్ మోహన్ రాథోడ్, సర్పంచి ప్రతినిధి భీమ్ రావు రాథోడ్, నిర్వాహకులు పూల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్యకు నివాళులు

హుస్నాబాద్, రిపోర్టర్:అక్టోబర్ 17,మనం న్యూస్: హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్య 94 వ జయంతి సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం, వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, బీఎస్పీ పార్టీ నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఆయన ప్రజల మనిషి , బహుజనుల నాయకుడని కొరియాడారు. బొమ్మన పల్లె సర్పంచ్ గా 21 సంవత్సరాలు, ఇందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా 4, పర్యాయాలు గెలిచి అన్ని వర్గాలకు కృషి చేయడం జరిగింది. ఆయనను పేదల ఆశాజ్యోతి గా ఇక్కడి ప్రజలు స్మరించుకుంటారు. అసెంబ్లీకి ఆటోలో, బస్సుల లో వెళ్లిన సాధారణ ఎమ్మెల్యేగా ప్రజలు స్మరించుకుంటారు. ఆయన చరిత్రలో ఒక పేజీ సృష్టించుకున్నాడని తెలియజేయడం జరుగుతుంది. గౌరవెల్లి ప్రాజెక్టు ,వరద కాలువ కొట్లాడిన వ్యక్తి అని దేశిని చిన్న మల్లయ్య అని సిపిఐ



నాయకులు కోయడ కొమరయ్య మాట్లాడారు. నిజాయితీకి , క్రమశిక్షణకు దేశిని చిన్న మల్లయ్య మారుపేరని, ప్రస్తుత రాజకీయాలలో అయినలాంటి వారిని చూడలేమని కౌన్సిలర్ గాదపాక రవీందర్ మాట్లాడడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ, గౌడ సంఘం నాయకులు మార్క అనిల్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్మించిన గద్దె వద్ద వెంటనే దేశిని చిన్న మల్లయ్య విగ్రహం ప్రతిస్థాపించాలని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు గంపల శ్రీనివాస్ మాట్లాడుతూ 95వ జయంతి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పరిచే ఆయన విగ్రహం వద్ద వచ్చే సంవత్సరం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషి చేయాలని జరిగింది. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ గాదపాక రవీందర్, సిపిఐ నాయకులు కోయడ కొమరయ్య, అక్బర్ , పాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్క అనిల్ గౌడ్, గంపల శ్రీనివాస్, పరుశురాములు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు గడిపే కొమురయ్య, బుర్ర వెంకన్న గౌడ్, బిఎస్పి పార్టీ అధ్యక్షులు వెలుపుల రాజు, మొగిలిపాక శీను, మేదర సంఘం నాయకులు ప్రతాపగిరి శ్రీనివాస్, పాలెపు కనకయ్య, పోలోజు సదానందం, సుంకరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

**బతుకమ్మ ఆడి, పాడిన సబ్ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్**

మనూర్, అక్టోబర్ 17 (మనం న్యూస్): నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో సబ్ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ స్వయంగా బతుకమ్మ ఆడి పాడి అందరినీ ఆకట్టుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు.

సబ్ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ బతుకమ్మ ఆట: ఈ వేడుకలకు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, మానూర్ అడిషనల్ కలెక్టర్ ప్రతిభా శేఖర్, నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా బతుకమ్మకు పూజలు చేసి, హారతి ఇచ్చిన అనంతరం ముగ్గురు మహిళా అధికారులు కలిసి మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ చుట్టూ వలయంగా ఏర్పడి ఆడారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...' అంటూ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ, లయబద్ధంగా అడుగులు వేస్తూ బతుకమ్మ ఆడారు. సబ్ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఆడిపాడుతుంటే మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా వారితో కలిసి ఆడారు. దీంతో కార్యాలయ ఆవరణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీక బతుకమ్మ పండుగ అని, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ ఇది అని అన్నారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెబుతోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆట, పాటల్లో పాల్గొన్నారు.





# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్..

**దుర్గాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు**

సంగారెడ్డి అక్టోబర్ 17 మనం న్యూస్ ప్రతినిధి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాభవాని అమ్మవారిని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సంగారెడ్డి పట్టణంలోని కల్వకుంట రోడ్డు, శాంతినగర్ వద్ద కసిని చంద్రకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గాభవాని అమ్మవారి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని శ్రీ జయదుర్గాదేవి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమాల్లో మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కౌన్సిలర్ దశరథ్ రెడ్డి, జీవీ శ్రీనివాస్, విఠల్, మోహన్, చక్రపాణి, కసిని చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడపిల్లలకు వరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- 160 మంది లబ్ధిదారులకు రూ.1.60 కోట్ల విలువైన చెక్కుల పంపిణీ**

పటాన్ చెరు, అక్టోబర్ 17 (మనం న్యూస్) : పేదింటి ఆడపిల్లల వివాహాలు తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదన్న లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, డివిజన్లకు చెందిన 160 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన రూ.1,60,18,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..ఆడపిల్లల వివాహాల కోసం పేద కుటుంబాలు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి కుటుంబాల్లో వివాహ వేడుకలు సంతోషంగా జరిగేందుకు ఈ పథకాలు తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ఆయా మండలాల తహశీల్దార్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు - మంత్రి పొన్నం ప్రభాకర్

**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రాష్ట్రంలోని ఆడపడుచులందరికీ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.**



మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 17: తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన రాష్ట్ర అస్తిత్వానికి, పూల పండుగ ప్రత్యేకతకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ 9 రోజుల పాటు పూలతో అలంకరించి, బతుకమ్మ ఆటపాటలతో మహిళలు ఐకమత్యంతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతుందని తెలిపారు.

ఈ సద్దుల బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాలు నింపాలని, తెలంగాణ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షించారు. మహిళలు, యువతులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పండుగను జరుపుకోవాలని కోరారు.

తెలంగాణ సంప్రదాయాలను, సంస్కృతిని భావితరాలకు అందించేలా బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు

## గజ్వేల్ పుర వీధుల్లో ఘనంగా శోభాయాత్ర





గజ్వేల్ అక్టోబర్ 17 మనం న్యూస్: గజ్వేల్ పట్టణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ ఎస్ ఎస్ )ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సంఘ్ స్థాపనా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం, స్వయంసేవకుల క్రమశిక్షణ, దేశభక్తి ప్రదర్శనకు వేదికగా నిలిచింది.

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని గజ్వేల్ పురవీధుల్లో నిర్వహించిన ఘన శోభాయాత్ర (పథ సంచలన్) ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. పూర్ణ గణవేషం ధరించిన వందలాది మంది స్వయంసేవకులు సంఘ్ ఘోష్ (బ్యాండ్) వాయిద్యాల లయబద్ధమైన శబ్దాల నడుమ కదం తొక్కారు. పట్టణంలోని ముఖ్య కూడళ్ల గుండా సాగిన ఈ శోభాయాత్రకు స్థానిక ప్రజలు, మహిళలు హారతులు పడుతూ, పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. భారత్ మాతా కీ జై, వందేమాతరం నినాదాలతో గజ్వేల్ పురవీధులు మారుమోగాయి.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్య వక్తలు మాట్లాడుతూ,సమాజంలో ఐక్యతను పెంపొందించడం, ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పనిచేస్తోందని పేర్కొన్నారు. విజయదశమి రోజునే సంఘ్ ప్రారంభమైందని, నాటి నుండి నేటి వరకు దేశ రక్షణలో, సామాజిక సేవా కార్యక్రమాల్లో స్వయంసేవకులు ఎల్లప్పుడూ ముందుంటున్నారని కొనియాడారు. హిందూ సమాజం ఐక్యంగా ఉంటూ, నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో భాగంగా స్వయంసేవకులు చేసిన శారీరక ప్రదర్శనలు, లాఠీ విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవంలో సంఘ్ ప్రముఖులు, వివిధ విభాగాల బాధ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఐపీఎస్

**- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 17: బతుకమ్మ సంబరాలు, దసరా పండుగ నేపథ్యంలో సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు, రూబీ నెక్లెస్ రోడ్డు ప్రాంతాల్లో పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఐపీఎస్ పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా కోమటి చెరువు పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, విద్యుత్ సరఫరా, తాగునీటి సౌకర్యాలు, పోలీసు బందోబస్తు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పండుగకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు.

కోమటి చెరువు పై ఏర్పాటు చేసిన లైటింగ్ పనులు బాగున్నాయంటూ మున్సిపల్ అధికారులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ రవీందర్ రెడ్డి, మున్సిపల్ ఆర్వో బాలకృష్ణ, ఏఈలు పృథ్వీ, జమిల్, వన్టౌన్ సీఐ మహేష్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ, శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, శివకుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 22న అమీన్పూర్ పెద్ద చెరువు వద్ద అమ్మవారి మహా శోభాయాత్ర

**- ముఖ్య అతిథిగా రానున్న హరీశ్ రావు**

**- ఆహ్వానించిన తుమ్మల పాండురంగారెడ్డి**

**- కళాకారుల ఆటపాటలతో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు**



అమీన్పూర్ అక్టోబర్ 17 (మనం న్యూస్) : అమీన్పూర్ పెద్ద చెరువు వద్ద ఈ నెల 22వ తేదీ గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ దుర్గాభవాని అమ్మవారి మహా శోభాయాత్రకు ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. గత 17 సంవత్సరాలుగా తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో అమీన్పూర్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే ఈ ఏడాది నిర్వహించే శోభాయాత్రకు హరీశ్ రావును ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. 22వ తేదీ సాయంత్రం జరిగే అమ్మవారి మహా శోభాయాత్రలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కళాకారుల ప్రదర్శనలు, భజనలు, కోలాటాలు, ఆటపాటలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపు అత్యంత వైభవంగా సాగుతుందని తెలిపారు. భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ కౌన్సిలర్ కృష్ణ, బిజిలి రాజు, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, పలువురు నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నంగునూరు పంచాయతీ సిబ్బందికి నిత్యావసర సరుకుల పంపిణీ

**గ్రామాభివృద్ధిలో సిబ్బంది పాత్ర వెలకట్టలేనిది: సర్పంచ్ బాల పోచయ్య**



నంగునూరు, అక్టోబర్ 17 మనం న్యూస్ :- సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కేంద్రంలో గ్రామాభివృద్ధితో పాటు పారిశుధ్య నిర్వహణలో నిరంతరం శ్రమిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని నంగునూరు గ్రామ సర్పంచ్ సానాదుల బాల పోచయ్య, ఉపసర్పంచ్ శ్రీధర్ గౌడ్ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని శనివారం నంగునూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందికి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఎండ, వానలను లెక్కచేయకుండా గ్రామంలో పారిశుధ్య పనులు చేపడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామాభివృద్ధిలో సిబ్బంది శ్రమ, అంకితభావం ఎంతో ముఖ్యమైనవని తెలిపారు.

సిబ్బంది సేవలను గుర్తించి, వారికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో దసరా పండుగ సందర్భంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా వంటనూనె, కొబ్బరి నూనె, ఒంటి సబ్బులు, బట్టల సబ్బులు, సర్ఫ్, హ్యాండ్వాష్, షాంపూలు తదితర నిత్యావసర వస్తువులను అందజేశారు. పండుగ వేళ సిబ్బందికి అవసరమైన సరుకులను పంపిణీ చేయడం ద్వారా వారితో సంతోషాన్ని పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బంది ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సర్పంచ్, ఉపసర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శివ గౌడ్, రచ్చ సిద్దు, రాగుల కృష్ణ, సంపత్, రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.